
దీపావళి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# జగన్మాత



—మల్లాది సూరిబాబు

తెల తెలవారకుండానే పెరట్లో ఏదో చప్పుడు అయ్యేసరికి దుర్గమ్మగారు ఉలిక్కిపడి నిద్దరలేచింది. కళ్ళు తెరిచి చూస్తే, ప్రక్క మంచం మీద భర్త కనిపించలేదు.

"దొంగలెవరైనా వచ్చారా" అనుకుంటూ పెరట్లోకి వెళ్ళింది. వేడి నీళ్ళ కాగు క్రింద మంట...ఆకాశానికి నిచ్చెన వేస్తూ తెల్లటి పొగ...ఒక పళ్ళెంతో సున్నిపిండి, రవ్వంత పసుపు, ఒక చిన్న గిన్నెలో నూనె అరుగు మీద వున్నాయి.

తులసి కోట దగ్గర కూర్చుని, గుండ్రాయితో కుంకుడు కాయలు కొడుతున్న భర్త శివయ్యగారు కనిపించారు.

అరికాలి మంట నెత్తికి వచ్చింది.

"ఏం కొంప మునిగిందని ప్రొద్దున్న లేచారు, తెల తెల వారకుండానే ఈ స్నానం ఏమిటి? ఎవరు పోయారు?" అంటూ, ఆ పేటలోని వాళ్ళందరికీ వినిపించేటంత నెమ్మదిగా అంది.

శివయ్యగారు ఏం మాట్లాడలేదు. తన పని తాను చేసుకుంటున్నాడు.

"మాట్లాడ రేం. నేనంటూ ఒక మనిషిని ఈ ఇంట్లో వున్నానన్న లక్ష్యమే మీకు లేదు" అంది స్థాయి పెంచుతూ.

శివయ్యగారు చిరునవ్వుగా ఆవిడ వంక చూస్తూ "ముందు ముఖం కడుక్కునిరా" అన్నట్టు సైగ చేశారు.

"నోటితో చెప్ప వచ్చుగా, మాటపడిపోయిందా?" అంటూ ఆ ఇల్లాలు గర్జించింది.

ఆయన ముఖంలో అంతులేని నవ్వుతో కళ్ళు మిలమిలా మెరిశాయి. ఏం మాట్లాడకుండా వంటికి నూనె రాసుకోవడం మొదలు పెట్టాడు.

ముఖం కడుక్కుని, తుఫానులాగా ఆయన దగ్గరకు వస్తూ, "ఏమిటి ఇదంతా!" అంటూ నిలదీసి అడిగింది. "ముఖాన బొట్టు పెట్టుకునిరా" అని శివయ్యగారు నెమ్మదిగానే అన్నాడు.

"అమ్మయ్య ఇప్పటికి మాట పెగిలింది...నోటి ముత్యాలు రాలి పోతున్నాయి.."అంటూంటే, మధ్యలో "బొట్టు..." అంటూ ఆయనేదో చెప్పబోయాడు.

"పెట్టుకుంటూ తొందరేముంది" అంటూ వెళ్ళి గడపమీద కూర్చుంది.

శివయ్యగారు ఒక్క క్షణం ఆవిడ వంక కన్నార్పకుండా చూసారు.

మాసిపోయిన వల్లచీర, వెలిసిపోయిన జాకెట్టు, రేగిపోయి చిరబోసుకున్న జుట్టు — బొట్టులేని ముఖం.

"ఏమిటి అట్టా నా వంక దయ్యాన్ని చూసినట్టు చూస్తారేం?" అంటూ గద్దించింది.

"నీ అందం చూసి మురిసిపోయి" అని అంటూ ఆయన స్నానాల గదిలోకి వెళ్ళిపోయాడు.

"అమ్మగారు పాలు" అంటూ పాల వెంకమ్మ వచ్చింది.

"ఏం తల్లీ! ఇప్పటికి తెల్లవారిందా? ఎప్పుడో అనగా లేచి నీ కోసం పడిగాపులు పడి ఉన్నాము!"

"రోజూ కంటే ఈ రోజు ఒక అడుగు ముందరే వచ్చాను అమ్మగారు".

"అవును తల్లీ! మీరే ముందర వస్తారు..నేనే మతిలేక ఏదో వాగుతూ వుంటాను...ఇన్ని పాలు, ఈ పెరుగు ఎవరికే? నీ మతి ఎక్కడుందే.." అంటూ ప్రవాహం సాగుతోంది.

"అయ్యగారు తీసుకురమ్మన్నారమ్మా"

"అయ్యగారు తీసుకురమ్మన్నారా? అయితే అవి అక్కడ తగలెయ్యి. ఈ ఇంట్లో ఏ విషయం నాతో ఎవ్వరూ చెప్పి చావరు!" అంటూ ఆవేదన పడిపోయింది. వంట ఇంట్లో...గిన్నెలు పళ్ళేల రణగణ ధ్వని...

శివయ్యగారు తలంటు పూర్తి చేసుకుని బయటకు వచ్చి, సూర్యుడి వంక చూసి కళ్ళు మూసుకుని, ఆదిత్యుడికి నమస్కరించి, కళ్ళు తెరిచి, తులసి కోట వంక చూసి, వేళ్ళ కొసలతో చిగురాకులను తాకి, లోపలకు వెళ్ళి, నుదుట విభూతి పెట్టుకుని కాసంత కుంకం బొట్టు పెట్టుకుని, పూలసజ్జ తీసుకుని తోటలోకి బయలుదేరుతూ, పిల్లల వంక ఒక్కసారి చూసాడు.

అమ్మాయి సుశీల, మంచం మీద పడుకుని

పత్రిక ఏదో చదువుతోంది.

వంశోద్ధారకుడు నోట్లో టూత్‌బ్రష్ పెట్టుకుని అనంతంలోకి చూస్తున్నాడు.

ముద్దు బిడ్డ ముందు వసారాలో వ్యాయామం చేస్తున్నాడు. ఎవరి పనులలో వారు, ఎవరి ధ్యాసలో వారున్నారు...

"ఏమండోయి మిమ్మల్నే" అంటూ మబ్బులేని పిడుగు పడింది.

అక్కడే ఆగి మాట్లాడకుండా ఆవిడ వంక చూసాడు. "ఇన్ని పాలు, పెరుగు తెప్పించారు. ఇవ్వాళ ఎవరి తద్దినం?" అంటూ ప్రశ్నించింది.

"ఈ రోజు తిథి ఏవిటి?" అంటూ ఆయన ఎదురు ప్రశ్న వేసారు.

"తిథా? ఏదో ఒకటి నా బొంద. . . ఇప్పుడు తిథితో ఏం పని వచ్చింది?"

"ఈ రోజు కార్తీక శుద్ధ ఏకాదశి"

"అయితే నా కేవిటి?..."

ఆయన పువ్వులు కోసుకువచ్చి, పూజ ప్రారంభించి యధావిధిగా సంధ్యా వందనం చేసుకున్నాడు. నమకం, చమకం చెప్పుకున్నాడు. ఏక రుద్రం అభిషేకం చేసుకున్నాడు. నవగ్రహ స్తోత్రం, ఆదిత్య హృదయం చదువుకుని,

ఓం త్రయంబకం యజామహ సుగన్ధిం పుష్టి వర్ధనమ్
ఉర్వారుక మివ బన్ధనా న్మృత్యో ర్ముక్షీయ మామృతాత్"

అంటూ మహా మృత్యుంజయ మంత్రం పునశ్చరణ చేసుకున్నాడు. దైవానికి నివేదన చేసి అనుష్టానం పూర్తి చేసుకున్నాడు.

"కాఫీ కూడా తాగకుండా ఏవిటంట ఈ పూజలు. మీతో నాకు ఏ పని తెమలటం లేదు" అంటూ దుర్గమ్మ కంఠం పిలిచింది..

కాఫీగ్లాసు తీసుకుని సావిట్లోకి వస్తూవుంటే, "శివయ్య ఉన్నాడా" అంటూ ఎదురింటి రామచంద్రయ్యగారు ఇంట్లోకి వచ్చారు. ఆయన చేతులో ఒక కొబ్బరి చిప్ప, రెండు అరటి పండ్లు ఉన్నాయి.

అవి శివయ్యగారి చేతులో పెట్టాడు.

"ఇదుగో, మీ అన్నయ్య వచ్చారు. కాఫీ పట్టుకురా", అంటూ శివయ్యగారు అనగానే దుర్గమ్మగారు కాఫీ పుచ్చుకుని అక్కడకి వచ్చింది.

"అమ్మయ్య! అన్నయ్యగారు వచ్చారు. నా కింకేం భయం లేదు. ప్రొద్దున్న నుంచి చూస్తున్నాను. మీ బావగారి తరహా నాకేం అర్థం కావడం లేదు. ఈ చలిలో తెల్లవారకుండానే ఈ తలంటూఏవిటి? పైన చొక్కా లేకుండా గంటసేపు ఈ పూజ ఏవిటి? ఆడదాన్ని నా మాటకు ఏం విలువ? నేనెంత మొత్తుకున్నా నా మాట ఎవరు వింటారు...ఇంతకన్నా అడవిలో మానుగా పుట్టడ నయం. మీరే చెప్పండి అన్నయ్యా.
ఆడదాన్ని నేను ఉన్నానుగా. నాతో ఒక మాట చెప్పవన్నుగా.. ఆ కొబ్బరి చిప్ప అరటి పండు ఎవరు తీసుకువచ్చారు?" అని దుర్గమ్మ అడిగింది.

"ఈ రోజు కార్తీక శుద్ధ ఏకాదశి కదా...రోజూ గుడికి ఎలాగూ వెడుతూఉంటా గదా. సనిలో సని అని శివయ్య కోసం పూజ చేయించి ప్రసాదం పట్టుకువచ్చాను."

"మీరెవరండీ మా ఆయన కోసం పూజ చేయించడానికి? మీకు, మాకు ఏవిటి సంబంధం?" అని దుర్గమ్మ అడిగింది.

రామచంద్రయ్యగారు తాపీగా కాఫీత్రాగుతూ, "నేను మీ ఆయనకి మేనత్త కొడుకుని. నీకు వరసకు అన్నయ్యని. ఈ రోజు శివుడి పుట్టినరోజు. అందుకని గుళ్ళో పూజ చేయించాను.

"పుట్టిన రోజా? ప్రతి సంవత్సరం వస్తుందా?"

శివయ్యగారు రామచంద్రయ్యగారి వంక చూసి సైగ చేశాడు..

"సుశీల...రఘూ...కృష్ణా...త్వరగా రండిరా", అంటూ దుర్గమ్మగారు కేకపెట్టింది.

"ఏమిటమ్మా?" అంటూ అంతా దగ్గరకు వచ్చారు.

"ఇవ్వాళ నాన్నగారి పుట్టిన రోజుట..." పిల్లలంతా సంతోషంగా తండ్రిని చుట్టుముట్టారు.

"మీకు ఇష్టమైనవి చెప్పండి చేస్తాను", అంటూ ఆవిడ మొగుడి వంక ప్రేమగా చూసింది. ఆ చూపులో వెయ్యి వలపు వెన్నెలలు వున్నాయి.

"నీకు వీలైనవి చెయ్యి...."

"నాకు వీలేవిటి...ఈ రోజు మీ పుట్టినరోజు..గారెలు, ఆవడలు చేస్తాను. పాయసం వండుతాను. బుంగమిరపకాయల కూర, గారెల్లోకి మంచి పచ్చడి...ముక్కలు వేసి పులుసు, పెరుగూ ఎలా వుంటుంది?"

"దివ్యంగా వుంటుంది. సుశీలా అమ్మకు వంటలో సాయం చేయి. రఘూ! నువ్వు గుళ్ళోకి వెళ్ళి పూజ చేయించు. అక్కడవున్న అర్చకులందరికి అయిదేసి రూపాయిలు దక్షిణ ఇచ్చిరా!

కృష్ణా! నువ్వు బజారుకు వెళ్ళి, మన షాపులో రెండు పంచెలు, ఉత్తరీయాలు తీసుకో..తమలపాకులు, వక్కలు, అరటిపండ్లు తీసుకో..వచ్చేటప్పుడు ఆంజనేయస్వామి గుడికి వెళ్ళి అర్చకులను ఇంటికి వెళ్ళేటప్పుడు పదకొండున్నరకి ఇక్కడకి వచ్చి వెళ్ళమను. అది మన పూర్వీకులు కట్టించిన గుడి. ఈనాడు వాళ్ళకి బట్టలు పెట్టడం మన ఆచారం" అంటూ చెబుతున్నాడు.

"అందరికీ అన్ని పనులూ పురమాయిస్తున్నారు...మీరేం చేస్తారు"...అంటూ దుర్గమ్మగారు అడిగింది.

## జ్ఞానానందం

1. 8వ ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఎక్కడ, ఎప్పుడు జరిగాయి?

2. 1989–90 వ సం.పు 'రామేశ్వర దాస్ బిర్లా స్మారక కోష్ అవార్డు' గ్రహీత?

3. 'ఆల్ ఇండియా సర్వీసెస్'ను ఎవరు ఏర్పరచగలరు?

4. ప్రోటీన్లు, క్రొవ్వు, షుగర్, గ్లూకోజ్ వీటిలో ఒక గ్రాముకి ఎక్కువ కాలరీస్ కలది ఏది?

5. 'ఆఫ్ఘనిస్తాను' పార్లమెంటును ఏమనిపిలుస్తారు?

6. భారత దేశంలో పెద్ద మ్యూజియం ఎక్కడుంది?

7. ప్రపంచంలో అతి పెద్ద సముద్ర పక్షి?

8. 'మేరినర్స్ కాంపాస్' అంటే ఏమిటి?

9. కేబినెట్ రైల్వే మంత్రి ఎవరు?

10. ఈ క్రింది ఫోటోలోని వ్యక్తి పేరు?



జవాబులు:

1. న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం, నవంబర్ 19, 1989
2. డాక్టర్ సి.గోపాలన్
3. పార్లమెంట్
4. ప్రోటీన్లు
5. షోరా
6. కలకత్తా
7. ఆల్బట్రాస్
8. నావికులు ఉపయోగించు పరికరము. ఇది ఎల్లప్పుడూ ఉత్తర, దక్షిణ దిక్కులను మాత్రమే చూపును.
9. జార్జి ఫెర్నాండెజ్
10. ఎలియాస్ రావి(లెబనాన్ ప్రెసిడెంట్)

—విద్యాదీప్తి

"స్వాముల వారి దర్శనం చేసుకోని...బజారులో పని చూసుకుని వస్తాను", అని అంటూ శివయ్యగారు భార్యవంక చూసి, ఒక్క క్షణం కూతురి వంక చూసారు. తల్లికి కనబడకుండా ఆ పిల్ల తలవూపింది.

ఇల్లు వదిలి బయటకు రాగానే,

"నేను కూడా మీ వెంటరానా", అని రామచంద్రయ్యగారు అడిగారు. "ఇంటి దగ్గరే ఉండండి. అమ్మాయి పిలిస్తే సాయానికి వెళ్ళండి." స్వాముల వారి దర్శనం చేసుకుని, పువ్వులు, పండ్లు ఆయన సమక్షంలో ఉంచి, నమస్కరించి, వారి సన్నిధిలో వినయంగా కూర్చున్నారు.

"మీ జన్మదినమని రామచంద్రయ్యగారు చెప్పారు. చాలా ఆనందం కలిగింది. ఆయుష్మాన్‌భవ", అంటూ ఆశీర్వచనం లభించింది.

ఇద్దరి మధ్య రవ్వంతసేపు నిశ్శబ్దం.

బయలుదేరి, బజారులో కొన్ని సామానులు తీసుకుని ఇంటికి వచ్చేసరికి, పదకొండున్నర దాటుతోంది. గుమ్మంలో నిలబడ్డ కూతురును చూసి,


"వంట అయిందా?" అని అడుగుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు. పెద్దవాడు టి.విలో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు...

"గుడికి..." అంటూ ఈయన ఏదో అడగబోయాడు. "సారి డాడీ, వెడదామని నేను బయలుదేరబోతూవుంటే....", అంటూ 'వంటి ఇంటివైపు చూపి ఆగాడు.

గుమ్మంలో ఆవిడ నిలబడి వుంది — భద్రకాళిలా.

"నేనే వద్దన్నాను. అడ్డమైన వాళ్ళకు పంచిపెట్టడానికి ఇక్కడ ఎస్టేట్లు ఏమీ లేవు.." అని అంది.

"భోజనం చేద్దామా?" అని ఆయన నెమ్మదిగానే అడిగాడు. "ఎందుకు చెయ్యద్దు...?




"విషయమేదన్నావుందా?" అంటూ స్వామీజీ అడిగారు.

"చిన్న సందేహం, స్వామి...స్వస్థత లేనివారు, దైవ దూషణ చేస్తే దైవం...అంటూంటె,

"అటువంటి వారినే మొదటగా దైవం రక్షించేది..."

"మరి, ... దూషణ...."

"ఆయన మనలాగా అల్పుడుకాదు దూషించిన వారిని శపించడానికి. ఆయన భగవంతుడు..."

తీర్థప్రసాదాలు ముట్టాయి. మనసు మల్లె కన్నా తేలిక అయింది. బజారులో నెడుతూండగా ఒక పెద్దమనిషిని చూసి శివయ్యగారు, "నమస్కారం డాక్టరు గారు" అని అన్నారు.

ఆయన తిరిగి నమస్కారం చేస్తూ, "రెగ్యులర్‌గా మందు వాడుతున్నారా?..." అని అడిగారు.

"రెగ్యులర్‌గా ఇస్తున్నామండి."

"ఏమాత్రం అశ్రద్ధ చెయ్యకూడదు."

"చెయ్యనండి.!! అంటూ, అక్కడ నుంచి తప్పకుండా చేద్దాం...ప్రొద్దున్న లేచినప్పటినుంచి వండుకోవడం, తినడం, అంట్లు తోముకోవడం ఇదేగా మన బ్రతుకు. మన కర్మకు ఇంతకంటే వేరే కార్యక్రమం ఏముంటుంది? రండి ముద్ద ముక్కలు చేసుకుందాం. అంటూ వంటింట్లోకి దారితీసింది.

దోసకాయపప్పు, చారు, మజ్జిగ. ఇవి ఆధరువులు... భోజనం మధ్యలో అడిగింది. "ఆవడలు ఎట్లావున్నాయి..మీకు ఇష్టం కదా...పరమాన్నం ఇంకోసారి వేసుకోండి..."

"ఆవడలు చాలా బాగున్నాయి. పరమాన్నం ఇప్పటికి రెండుసార్లు వేసుకున్నాను."

"సరే మీ ఇష్టం..అన్నట్టు చక్రవాకం గొప్పదా...హిందోళమా?" పిల్లలు ఆవిడ వంక చూస్తున్నారు.

శివయ్యగారు ఆవిడ వంక చూసి చిరునవ్వుగా "రాగాల న్నీ గొప్పవే..కొన్ని కొన్ని భావాలు...కొన్ని కొన్ని సన్నివేశాలు మనస్సుకు హత్తుకుని పోవడానికి...దేనికి దానికి ప్రత్యేక రాగం అవసరం...మధ్యమావతి..."

"నేను అన్నం విషయం గురించి అడిగితే — మీరు సంగీతం విషయం చెబుతారేమిటి? మీకు ఇష్టం అని ఎన్నో చేస్తే ఏవీ తినరేమి?" అంటూ గద్దించింది.

"అన్నీ మారు కూడా వడ్డించుకుని తిన్నాను. కడుపు నిండిపోయింది" అని ఆయన అనగానే. అంతా భోజనాల దగ్గర నించి లేచారు.

సావిట్లో అంతా వుండగా, ఆయన తను తీసుకు వచ్చిన వస్తువులు పంచారు.

సుశీలకు సంగీత దర్పణము, పట్టుచీర.

దుర్గమ్మగారికి మంచి కంచి పట్టుచీర ఇచ్చారు. ఆ చీర చూసి పసిపిల్లలాగా సంబర పడ్డది. వెంటనే చీర తీసుకుని లోపలికి వెళ్ళింది.

కొద్ది క్షణాలలో...ఒక మెత్తటి కంఠం...తియ్యగా పలికింది "చీరె ఎట్లావుంది?" ఉలిక్కిపడి అటువైపు చూసాడు.

తీర్చి దిద్దిన కురులు, మిలమిల మెరిసే వదనం, చిక్కుపడని ఆభరణాలు సరికొత్త పట్టుచీరె తళతళలు, వలపు నిండిన చిలిపి చూపులు...చూపులు కలియగానే — సిగ్గుతో వాలిన కనులు.

ఆ వ్యక్తిని చూడగానే మనస్సు గద్గదమయి హృదయం మూగబోయింది. దరి చేరిన చెలిని దగ్గరకు తీసుకుంటూ,

"జగన్మాతలాగా వున్నావు దుర్గా", అంటూంటే ఆయనకు కన్నీరు ఆగలేదు.

"ఈ చీర ఎంత?" అన్న ప్రశ్నతో కలకరిగింది.

"1800....."

పద్దెనిమిది వందలు...మనస్సు ఏదో లెక్కలు కడుతోంది. వెంకాయి చీరె రెండువేలు. నాచీరె పద్దెనిమిది వందలు. ఛీ! ఎంత అవమానం!

మరుక్షణం కొత్త పట్టుచీరె గుట్టగా నేలమీద పడింది. పెద్ద శబ్దంతో వంట ఇంటి తలుపు మూసుకుంది.

సుశీల మాట్లాడకుండా చీరె మడతపెట్టడము మొదలు పెట్టింది.

మగపిల్లలు శివయ్యగారి దగ్గరకు వచ్చారు.

"అమ్మని మీరు కంట్రోలు చెయ్యరేం" అని రఘు అడిగాడు.

"అమ్మ అంటె మీకు భయం ఎందుకు?" అని కృష్ణ ప్రశ్నించాడు. సుశీల కన్నులలో ఏదో అభ్యర్థన ఉంది.

పిల్లలు ముగ్గురి వంక ఆయన పరకాయించి చూసి...నెమ్మదిగా అన్నాడు, "బాధపడుతున్న వారికి సహాయం చెయ్యాలి. అంతేకాని వారిని కట్టడిలో పెట్టి ఇంకా బాధలు పెట్టకూడదు."

"అమ్మ.....

"అమ్మ సంగతే నేను చెబుతున్నాను...అది గయ్యాళితనము, మూర్ఖత్వము కాదు, మీ అమ్మకు బ్రెయిన్ ట్యూమర్!!"